

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 13 - నవంబర్ - 2024




## మరిడమ్మ వారి ఆలయంలో అన్నదానం పున: ప్రారంభం

**పెద్దాపురం, నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం, వారాంతపు అన్నదాన కార్యక్రమాన్ని తిరిగి పున ప్రారంభిస్తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి దేవదాయ శాఖ సహాయ కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు ప్రతి ఆదివారం జరుగు అన్నదాన కార్యక్రమం కరోనా కారణంగా తాత్కాలిక నిలుపుదల చేయుట జరిగినది. ఆలయంలో ఈనెల 15వ తేదీ నుండి అన్నదాన కార్యక్రమం పునః ప్రారంభం అవుతుందన్నారు పౌర్ణమి శుక్రవారం రోజున ప్రారంభించడం లాంఛనంగా ప్రారంభించి, తదుపరి 17 వ తేదీ ఆదివారం నుండి ప్రతీ ఆదివారం భక్తులకు అన్నదానం జరుగును జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చింతపల్లి బ్రహ్మాజీ తెలిపారు.

**అమ్మవారికి వెండి వడ్డానం బహుకరణ**

మరిడమ్మ అమ్మవారి దేవస్థానము నకు, పెద్దాపురం వాస్తవ్యులు గేదల వీర వెంకట సూర్యకిరణ్, విహారిక దంపతులు శ్రీ ఉత్సవ మూర్తికి అలంకరణ గాను వెండి వడ్డాణం బహుకరించారు, వీరికి



ఆలయ ఆసాదులు అర్చక స్వాములచే ఆశీర్వచనం అమ్మవారి ప్రసాదములు అందించారు. దాతలు బహు గురించిన వడ్డాణంను అమ్మవారికి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు.



## కృష్ణ మాదిగ సభ జయప్రదం చేయాలి

**పిఠాపురం, నవంబర్ 12, ( ప్రభాతవార్త ) :**

మాదిగల ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళ వారం స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నూకరాజు మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో మాదిగల 30 ఏళ్ల కళ సాకారం చేసి వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తొలిసారిగా ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించి ఏర్పాటు చేసిన సభకు రాజమండ్రి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా నలుమూలల నుండి మాదిగ, మాదిగ ఉప కులాల అధిక సంఖ్యలో రాజమండ్రి సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల, నియోజకవర్గ ఇన్చార్జీలు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15న కార్తీక పౌర్ణమి సభ

**పిఠాపురం, నవంబర్ 12, ( ప్రభాతవార్త )**

పిఠాపురం పట్టణం చిత్రాడ బ్రిడ్జ్ శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమంలో ఈనెల 15వ తేదీన కార్తీకమాసం పురస్కరించుకుని శుక్రవారం జ్ఞాన చైతన్య సదస్సు కార్యక్రమ నిర్వహిస్తున్నట్లు పీఠం కన్వీనర్ పేరిరు సూరిబాబు ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పీఠాధిపతులు డాక్టర్ అమరాలిషా గురువర్యులు భక్తులను ఉద్దేశించి దివ్య అనుగ్రహ భాషన ప్రసంగిస్తారన్నారు. సభలో ఉత్తర ప్రసంగాలు తాత్విక బాల వికాస్, చిన్నారుల ప్రసంగాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు

## రైల్వేలైన్ నిర్మాణం కోసం సర్వే వేగవంతం

**మామిడికుదురు , నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

మండలం లోని పాశర్లపూడి నుండి మొగలికుదురు వరకు ఏర్పాటు చేయనున్న రైల్వేలైన్ కోసం చేపట్టిన సర్వే పనులు శరవేగంగా సాగుతున్నాయి. 12 మంది సభ్యులు మూడు బృందాలుగా ఏర్పడి సర్వే చేస్తున్నారు. మండల సర్వేయరు వాణి నేతృత్వంలో బృందం సర్వే నిర్వహిస్తున్నారు. పాశర్లపూడి, మామిడికుదురు, పెదపట్నం ,గెద్దాడ, మొగలికుదురు గ్రామాల్లో 70 మీటర్ల వంతున, నగరం గ్రామంలో100 మీటర్ల వంతున రైల్వేలైన్ ఏర్పాటుకు భూసేకరణ నిర్వహించాలని రైల్వే శాఖ ప్రతిపాదించింది. పాశర్లపూడి గ్రామంలో 55.10ఎకరాలు, మామిడికుదురు గ్రామంలో 15.76ఎకరాలు ,పెదపట్నం గ్రామంలో9.20 ఎకరాలు,నగరం గ్రామంలో 71.65 ఎకరాలు,గెద్దాడ గ్రామంలో 7.26



ఎకరాలు, మొగలికుదురు గ్రామంలో 23.45 ఎకరాల భూమిని సేకరించనున్నారు .నగరం గ్రామంలో రైల్వే స్టేషన్ ప్రతిపాదించారని దానికోసం అక్కడ100 మీటర్ల వెడల్పుతో స్థలం సేకరించవలసి ఉందని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ కోసం చేపట్టిన సర్వే వేగవంతంగా సాగుతోంది. మామిడికుదురు గ్రామంలో మంగళవారం రైల్వేలైన్ కు సంబంధించిన సర్వే చేశారు. సర్వే లో మండల పరిధిలోని సర్వేయర్లు,పంచాయతీ కార్యదర్శిలు, వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సహస్ర చండీ యాగం
## "వేద ఘోషతో మార్మోగిన ఆదిత్య ప్రాంగణం

**గండేపల్లి నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో చతుర్వేద పారాయణ పురస్సర "శ్రీ సహస్ర చండీ యాగం"ఘనంగా ప్రారంభమయ్యింది. గణపతి పూజ, పుణ్యాహ వాచనం,దీక్షా ధారణ,గోపూజ,యజ్ఞ శాల సంస్కారం ,అఖండ దీపారాధన రుద్రాభిషేకం ,చండీ హోమం,చండీ పారాయణం,నీరాజనం మంత్రపుష్పం తదితర కార్యక్రమాలతో ఆదిత్య ప్రాంగణం వేద ఘోషతో మార్మోగింది. ఈ కార్యక్రమాలు ఐదు రోజులు జరుగుతాయని పరిసర ప్రాంత ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వ విద్యాలయం



ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి, రాజ్యలక్ష్మి దంపతులు, ప్రో చాన్సలర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి,శృతిరెడ్డి దంప తులు, ఆదిత్య విద్యాసంస్థల కార్యదర్శి కృష్ణ దీపక్ రెడ్డి, సుగుణ రెడ్డి దంపతులు,ఆదిత్య కనస్ట్రక్షన్స్ డైరెక్టర్ మేడపాటి భాస్కర్ రెడ్డి గాయత్రి రెడ్డి దంపతులు, ఆదిత్య యాజమాన్య కుటుంబ సభ్యులు,సిబ్బంది, 100 మంది ఋత్విక్కులు. భక్తులు.పాల్గొన్నారు.

## భూములు రీ సర్వేపై కత్తిపూడి లో గ్రామ సభ



**శంఖవరం నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ రీ సర్వే వల్ల ఎన్నో భూములు తప్పుల తడకగా మారాయని, వాటిని క్షేత్రస్థాయిలో సరిదిద్దేందుకు రైతుల వద్దకు వెళ్ళేందుకే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందని శంఖవరం డిప్యూటి తహశీల్దార్ ఎస్ కిరణ్ కుమార్ అన్నారు. శంఖవరం మండలంలోని కత్తిపూడి గ్రామంలో మంగళ వారం గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పలువురు రైతులు అర్జీలు సమర్పించుకుని, తమ సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కేలంగి జనార్ధన్ ఉగ్గిరాల నాగేశ్వరరావు మండల సర్వేయర్ విఆర్వోలు సచివాలయం సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదుర్రులో ధ్వజస్తంభ పునః ప్రతిష్ట పూజలు



**మామిడికుదురు , నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం లోని ఆదుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సర్వమంగళ పార్వతీ విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్టామహోత్సవ కార్యక్రమం వేద మంత్రోత్సరణాల నడుమ మంగళవారం వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజ్యం జగన్నాథశర్మ ఆధ్వర్యంలో పండితులు గణపతి పూజ, పుణ్యాహవచనం ,పంచగవ్య ప్రాసన,వాస్తు పూజ, వాస్తు బలి,వాస్తు హోమం, పర్యగ్నీకరణము ,లక్షణోధారణ, పునః పూజలు, ధ్వజమునకు యంత్రాదులకు క్షీరాధివాసము, గ్రామ ప్రదక్షిణ తదితర కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిపించారు. రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ధ్వజ స్థంబానికి అవసరమైన కర్ర కొనుగోలు చేయుటకు రూ. 2.60 లక్షలు విరాళంగా ఇచ్చారని నిర్వాహకులు తెలిపారు .బ్రహ్మశ్రీ ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, సుబ్బలక్ష్మి దంపతులచే ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరుగుతుంది. బుధవారం ఉదయం గం. 6.54 ని.లకు ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## మహిళల హక్కులు చట్టాలపై అవగాహన



**సీతానగరం నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

మహిళలు వారికి జరుగుతున్న అన్యాయాలను చట్టాల ద్వారా ఏ విధంగా న్యాయం పొందవచ్చు అని అవగాహన కల్పించడం కోసమే విదాన్ సే సమదాన్ ముఖ్య ఉద్దేశ్యమని న్యాయమూర్తి కె ప్రకాష్ బాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా లీగల్ సెల్ అథారిటీ, కోరుకొండ ఐసిడీఎస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు విదాన్ సే సమాదాన్ కార్యక్రమంలో న్యాయమూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏ సందర్భంలోనైనా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడినప్పుడు కానీ అత్యాచారాలు, వేదింపులు జరిగినప్పుడు రిపోర్టు ఎలా ఇవ్వాలి, వాటికి న్యాయ పరంగా పరిష్కారం ఎలా పొందవచ్చు అనే అంశాలు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ న్యాయం పొందాలంటే అన్ని విభాగాల ఉద్యోగులు ఆదిశగా బాధితులకు సహకరించాలని అన్నారు. సీనియర్ న్యాయవాది పద్మావతి, సుజాత లు మాట్లాడుతూ మహిళలు వారు పని చేసే ప్రదేశంలో వివిధ రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ వారికి ఉపయోగపడే హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించారు. అలాగే 498ఏ ఇతర చట్టాలు చిన్నారులపై జరుగుతున్న దాడులు ఎదుర్కోవడం కోసం పెద్దలు విద్యార్థులు హక్కులు చట్టాల గురించి తెలుసుకుని ఉండాలని అన్నారు. అనంతరం సీతానగరం ఉన్నత పాటశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ ఎమ్ భారతి, ఎస్సై డి రాం కుమార్, సీడీపీఓ జె ఝాన్సీరాణి సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు గోడ పత్రిక ఆవిష్కరణ

**అంబాజీపేట, నవంబర్ 12, ( ప్రభాతవార్త ) :**

సమాజ సేవ చేస్తున్న సేవకులను గుర్తించి, గౌరవించడం వలన వారిలో మనోధైర్యం పెరిగి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతారని ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ అధికారి ఇళ్ళ ఏడుకొండలు అన్నారు. మండలంలోని చిరతపూడి గ్రామంలో తన స్వగృహం వద్ద గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు గోడ పత్రికను ఏడుకొండలు సోమవారం ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న పి. గన్నవరం శ్రీ సాయి తేజ జూనియర్ కళాశాలలో అవార్డు ప్రధానోత్సవం జరుగుతుండడం సంతోష మన్నారు. పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగబోయే గద్దర్ జాతీయ సేవా పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా



గాయకుడు గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ విచ్చేయు చున్నారని ఏడుకొండలు తెలిపారు. అంతర్జా తీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పెద్దలను గౌరవిస్తూ, చిన్నారులను ప్రోత్సహిస్తూ, వివిధ రంగాలలో సేవలందిస్తున్న కవులు, కళాకారులు, రక్త దాతలు, ప్రభుత్వ ఉద్యోగులకు అవార్డులు అందించే బృహత్తరమైన కార్యక్ర మాన్ని చేపట్టిన మమత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కోరుకొండ జాన్‌ను ఏడుకొం డలు అభినందించారు.

## అపార్ ఐడి జనరేషన్ త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపిడిఓ



**గండేపల్లి నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులతో అపార్ ఐడి జనరేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అపార్ ఐడి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో ఒకటి నుండి 12 తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు 6054 మందికి ఐడీలు జనరేట్ కావాలసి వుండగా 4593 మందికి ఆపార్ ఐడి లు జనరేట్ అయ్యాయని ఇంకనూ 1461 మందికి ఐడి జనరేషన్ పెండింగ్ ఉందని తెలిపారు. పుట్టిన తేదీ,ఆధార్ కేంద్రాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికా రులు కేహెచ్ నాయక్,వెంకటరెడ్డి పాల్గొని పాఠశాల స్థాయిలో సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వివాహితపై అత్యాచారం..నిందితుడు అరెస్ట్

**గోపాలపురం నవంబర్ 12, ( ప్రభాతవార్త ) :**

గోపాలపురం మండలం, హుకుంపేట గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిండితుణ్ణి అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సతీష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఈనెల 9వ తేదీన హుకుంపేటకు చెందిన ఓ వివాహిత ఇంట్లో ఒంటరిగా ఉండటాన్ని గమనించిన అదే గ్రామానికి చెందిన రాయపాటి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి సదరు వివాహిత ఇంట్లో చోరబడి వివా హితపై అత్యాచారానికి పాల్పడ్డాడు. దింతో ఆమెను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనపై ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి నిందితుడు సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

**( బాధితురాలికి మాజీ మంత్రి పరామర్శ )**

ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని మాజీ హోంమంత్రి తానేటి వనితా పరామర్శించారు. కూటమి పాలనలో మహిళలపై దౌర్జన్యాలు, దాడులు, అత్యాచారాలు ఎక్కువైయ్యాయని విమర్శించారు.

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో
## ఘనంగా అన్న సమారాధన

**కోనసీమ బ్యూరో, నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

అమలాపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం, కార్తీక వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో 2,000 మంది పైబడి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం ఆలయం వద్ద గల ఉసిరి చెట్టు పచ్చిగోళ్ళ శ్రీనివాస్, గాదె సుబ్బారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సంఘ పచ్చిగోళ్ళ జనార్ధన



రావు, కళ్యాణమండపము, కొల్లూరి గున్నయ్య మినీ కళ్యాణ మండపము, వాసవి ఫంక్షన్ హాల్ లో భోజన ఏర్పాట్లు సంఘ అధ్యక్షులు నంబూరి సత్య నారాయణ మూర్తి ,కార్యదర్శి నంబూరి నరేష్, కోశాధి కారి కొమ్మూరి వేంకటాచల ప్రసాద్, కార్తీకవన సమా రాధన కమిటీ చైర్మన్ సింగశెట్టి కుమార్, కో చైర్మన్లు బోనగిరి పంచముఖి, చక్కా ప్రవీణ్, కోశాధికారి నిట్టాల శ్రీరామ్ తదితరులు వారి వారి సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంచర్ల బాబి, కోశాధికారి కంచర్ల కృష్ణ మోహన్, పోశెట్టి సూరిబాబు లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం : తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట / గండేపల్లి నవంబర్ 12 ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద ప్రతీ మంగళవారం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ రమేష్ హాజరై స్వయంగా భోజనాలు వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాస్,దొడ్డా శ్రీను,మొగలి



గంగాధర్,కాయల మణికంఠ,పాలెం బాబీ తదితరులు పాల్గొన్నారు.

